క్లుప్తంగా

విగ్రహ నిర్మాణం పరిశీలన



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

సైదాపూర్: మండలంలోని సర్వాయిపేట కొమ్ముగుట్టపై నిర్మిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ బుధవారం పరిశీలించారు. పాపన్న విగ్రహంతో పాటు పర్యాటక స్థలాలు సుందరంగా, ఆకట్టుకునే విధంగా ఉండాలని సూచించారు. పర్యాటకులకు ఆహ్లాదం ఇచ్చే పనులు చేపట్టాలన్నారు. మూడున్నర శతాబ్దాల క్రితమే ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసుకున్న పాపన్న సామ్రాజ్యానికి ఇప్పుడు చేపడుతున్న పర్యాటక పనులతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, పర్యాటక అధికారులు, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత హుస్నాబాదే లక్ష్యం



స్టీల్ పాత్రలు అందిస్తున్న పొన్నం మంజుల

చిగురుమామిడి: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడమే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రధాన లక్ష్యమని, ప్రజలు స్టీల్ పాత్రలు వినియోగించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖమంత్రి సతీమణి పొన్నం మంజుల కోరారు. గురువారం చిగురుమామిడిలోని రైతువేదికలో మండలంలోని 17 గ్రామైక్య సంఘాల మహిళలకు స్టీల్ బ్యాంకులు మంజూరు చేశారు. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా అందిస్తున్నామని, మండలంలోని 40 హోటళ్లకు స్టీల్‌గ్లాసులు అందించామని, ఫంక్షన్లకు స్టీల్‌పాత్రలు వినియోగించుకోవాలని సూచించారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో మధుసూదన్, ఏపీఎం రజిత, డీఆర్‌డీవో అదనపు పీడీ రవికుమార్, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు



హుజూరాబాద్: మాట్లాడుతున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలో వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిని అనూష జెండా ఆవిష్కరించారు. నాయకులు కల్లూరి స్వప్న, తాళ్లపల్లి అమరేందర్‌గౌడ్, వెంకటరమణ, గోపిడి రాజిరెడ్డి, మందరాజు, తునికి వసంత్, మారపల్లి శ్రీనివాస్, మొలుగూరి అశోక్, రొంటాల రాజ్‌కుమార్, మాడుగుల విజయ్‌కుమార్, రామగిరి శివ తదితరులు ఉన్నారు.

సైదాపూర్: వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం సైదాపూర్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జక్కోజు భిక్షపతి జెండా ఆవిష్కరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వీహెచ్‌పీఎస్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల ఇన్‌చార్జి మారపల్లి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కొమ్ముల సమ్మయ్య, రుద్రారపు రవితేజ, కొమురయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ



చిగురుమామిడి: మండల కేంద్రానికి చెందిన పొగాకుల రమేశ్ కూతురు కడుపునొప్పితో బాధపడుతుండగా ఓ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. మూడులక్షల ఎల్‌వోసీని మంజూరు చేశారని మాజీ జెడ్పీటీసీ రవీందర్ తెలిపారు. గురువారం రమేశ్ కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీని అందించామన్నారు. అలాగే గ్రామానికే చెందిన పన్యాల అమృతవ్వ, వేల్పుల శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామన్నారు. వెంట డీసీసీ ప్రధానకార్యదర్శి రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు వంగ కనుకయ్య, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బుర్ర శ్రీనివాస్, నాయకులు బెజ్జంకి అంజయ్య, కవ్వంపల్లి సంజీవ్‌కుమార్, గడ్డం చందు తదితరులున్నారు.

కుండపోత

సాక్షినెట్‌వర్క్: మూడు రోజుల పాటు కుండపోతగా కురిసిన వర్షాలతో జనజీవనం స్తంభించింది. ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చెరువులు, కుంటలు మత్తడి దూకడంతోపాటు చెక్ డ్యాంలు పరవళ్లు తొక్కుతుండగా జనం చూడటానికి ఎగబడుతున్నారు. పంటపొలాలు నీట మునిగిపోయాయి. లోలెవల్ కల్వర్టుల పైనుంచి వరద ప్రవహించడంతో రెవెన్యూ అధికారులు, పోలీసులు దారులు మూసివేశారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులున్నా తక్షణం సమాచారం అందజేయాలని సూచించారు. అక్కడక్కడ రైల్వే ట్రాక్‌పై నీరు నిల్వడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు రైళ్లను నిలిపివేశారు. పలుచోట్ల రోడ్లు కోతకు గురికాగా పాత ఇళ్లు కూలిపోయాయి. పట్టణాలతోపాటు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.



గన్నేరువరం చెరువు వద్ద లో లెవల్ కల్వర్టు పైనుంచి వరద ఉధృతి



శంకరపట్నం: అర్కండ్ల వాగు ఉధృతిని పరిశీలిస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి



జలమయమైన సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం



గన్నేరువరం: పారువెల్లలో వరదను పరిశీలిస్తున్న తహసీల్దార్ నరేందర్



రామడుగు: కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు



ఇల్లందకుంటలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న అధికారులు



గంగాధరలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఎంపీడీవో



గంగాధర: నారాయణపూర్ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న అధికారులు



తిమ్మాపూర్: బొమ్మలకుంటను పరిశీలిస్తున్న అధికారులు



జమ్మికుంట: హౌజింగ్‌బోర్డు కాలనీని పరిశీలిస్తున్న కమిషనర్



గంగాధర: గట్టుభూత్కూర్ శ్రీరాంకాలనీలోని ఇళ్లలోకి వరదనీరు



హుజూరాబాద్‌రూరల్: కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీడీవో



చొప్పదండి: పందివాగును పరిశీలిస్తున్న అధికారులు

80 శాతం హాజరు తప్పనిసరి

• కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో విద్యార్థుల హాజరు 80 శాతం దాటాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎంఈవోలు, హెచ్‌ఎం, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రిన్సిపాల్స్‌తో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు సమీక్షించారు. వర్షం కారణంగా ఆలస్యంగా వచ్చే విద్యార్థులను పాఠశాలలకు అనుమతించాలని సూచించారు. ఉపాధ్యాయుల హాజరు ఎక్కువగా ఉంటే విద్యార్థుల హాజరు ఎక్కువ శాతం ఉంటుందని, టీచర్ల సెలవులను ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌తో లింక్ చేయాలని విద్యాధికారులకు సూచించారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు రివ్యూ చేయాలని, ఎంఈవోలు పాఠశాలలను తరచూ తనిఖీ చేయాలని, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు తమ పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో పిల్లల గణిత సామర్థ్యాల స్థాయిని పెంచాలని, మోడల్ స్కూళ్లలో ప్రగతిని పర్యవేక్షించేందుకు నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని డీఈవోను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్‌రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జీసీడీవో కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



గన్నేరువరం: గన్నేరువరం, సాంబయ్యపల్లెలోని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు పుల్లెల జగన్మోహన్, సోషల్ మీడియా కన్వీనర్ జీల కుమార్‌యాదవ్, మునిగంటి లింగయ్య బుధవారం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరారని పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సొల్లు అజయ్‌వర్మ, పుల్లెల రాము, తదితరులు పాల్గొన్నారు.

మండపాల్లో కొలువుదీరిన గణనాథుడు

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పారు. ఆటపాటలు, డ్యాన్స్‌లు చేస్తూ లంబోధరుడిని మండపాల వద్దకు తీసుకువచ్చి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. గణేశ్ నవరాత్రులను భక్తులు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సారి భారీ గణనాథులను ఏర్పాటు చేశారు. విభిన్న ఆకృతుల్లోని గణేశ్ ప్రతిమలు పలువురిని ఆకట్టుకున్నాయి. భారీ వర్షాలను సైతం భక్తులు లెక్కచేయలేదు, గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసులు మండపాల నిర్వాహకులకు సూచించారు.



చొప్పదండి పాత బస్టాండ్ వద్ద సీతాకోక చిలుక ఆకృతిలో వినాయకుడు



జమ్మికుంట: గణనాథుడి విగ్రహ ఊరేగింపులో నాయకులు, అధికారులు, భక్తులు



హుజూరాబాద్‌రూరల్: చెల్పూర్ గ్రామంలోని మండపంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



రామడుగు: ప్రత్యేక పూజల్లో భక్తులు



తిమ్మాపూర్: అలుగునూర్‌లో..



హుజూరాబాద్‌లో కొలువు దీరిన గణనాథుడు



తిమ్మాపూర్: రామకృష్ణకాలనీలో..



శంకరపట్నం: కన్నాపూర్ వినాయక మండపంలో పూజలు చేస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి, గ్రామస్తులు



చిగురుమామిడి: సుందరగిరిలోని మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



సైదాపూర్‌లో భక్తుల కొలువుదీరిన గణనాథుడు

'సెల్ఫీ విత్ మట్టి గణపతి'కి స్పందన

వినాయక చవితి సందర్భంగా సాక్షి 'సెల్ఫీ విత్ మట్టి గణపతి'కి స్పందన లభించింది. పలువురు మట్టి గణపతులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. మట్టి గణపతులతో సెల్ఫీ దిగి భక్తిభావం చాటుకున్నారు. ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలని చాటి చెప్పారు.



గోలి దిలీప్, జమ్మికుంట, కరీంనగర్



కార్తిక్, పోస్టల్ కాలనీ, హన్మకొండ



కేశెట్టి లక్ష్మణ్‌కుమార్, జయశ్రీ, కరీంనగర్



కోస్న శ్వేత, వేణుగోపాల్‌రెడ్డి, రామడుగు



కోమటిరెడ్డి ఆదిత్య, ఎలగందల్, కరీంనగర్



రమ్య, హంటర్‌రోడ్డు, హన్మకొండ



వైద్యుల అంజన్‌కుమార్, కరీంనగర్



లక్ష్మీప్రియ, శాంతిప్రియ, కరీంనగర్



సముద్రాల శ్రీనివాస్, రామడుగు



సౌమ్యశ్రీ, పోస్టల్ కాలనీ, హన్మకొండ

విజిలెన్స్ అధికారుల తనిఖీ

గంగాధర: యూరియా రైతులకే అందే విధంగా చర్యలు తీసుకోవడానికి గురువారం మండలంలోని ఆగ్రోస్ రైతుసేవా కేంద్రాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. యూరియా అమ్మకాలు, రైతులకు అందించే విధానం, రికార్డులు పరిశీలించి రైతులకు అవసరం మేరకే యూరియా ఇవ్వాలని సూచించారు.

జమ్మికుంట: పట్టణంలోని ఫర్టిలైజర్ షాపుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వరుణ్‌ప్రసాద్ అధికారులతో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువుల అమ్మకాలు, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అమ్మకాల నిల్వలను పరిశీలించారు. నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

108 వాహనం తనిఖీ

వీణవంక: మండల కేంద్రంలో 108 వాహ

సంక్షిప్త వార్తలు

నాన్ని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని పరికరాలు, పనితీరును పరిశీలించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

వీణవంక: పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీధర్, ప్రత్యేకాధికారి కరణ్ అన్నారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో పరిసరాల శుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇటీవల గ్రామంలో జాండీస్ ప్రబలిన నేపథ్యంలో సాక్షిలో కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన అధికారులు వారం రోజులుగా గ్రామస్తులను అప్రమత్తం చేస్తున్నారు. . హెల్త్ క్యాంపును సందర్శించి పలు సూచనలు చేశారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. రక్తనమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలన్నారు.

వసతి గృహాలపై నిర్లక్ష్యం

జమ్మికుంట: పట్టణంలోని వసతి గృహాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, అధికారులు స్పందించి పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అన్నారు. గురువారం పీడీఎస్‌యూ పోరుబాట యాత్రలో భాగంగా పట్టణంలో ఎస్సీ, బీసీ వసతి గృహాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ప్రభుత్వం నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు.

బంగారం అపహరణ

వీణవంక: దేశాయిపల్లి గ్రామానికి చెందిన పాకాల కనకమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో నిద్రిస్తుండగా గురువారం గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలోని రెండు తలాల బంగారం ఎత్తుకెళ్లారు. బాధితురాలి కుమారుడు భూపతిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై తిరుపతి తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

హుజూరాబాద్‌రూరల్: పోతిరెడ్డిపేట గ్రామంలో ఓ యువకుడు వివాహం కావడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. గ్రామానికి చెందిన వేల్పుకొండ పవన్(29) వృత్తిరీత్యా మంగలి పని చేస్తున్నాడు. కుటుంబ సభ్యులు సంబంధాలు చూస్తున్నారు. ఈక్రమంలోనే ఈనెల 26న ఇంట్లోని పురుగుల మందు తాగాడు. వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.